ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఈరోజు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, 2026ను ఆమోదించింది. జాతీయ గీతంపై అవమానాల నిరోధక సవరణ బిల్లు - 2026'ను రాజ్యసభ ఆమోదించింది.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే ఆదివారం వి కసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువ ప్రచారాన్ని ప్రారంభిస్తారు.
3. ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఈరోజు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.
4. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో 6వ రోజున భారత బాక్సర్ సాక్షి చౌదరి మహిళల 51 కేజీల విభాగంలో 5-0 తో ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన కైట్లిన్ ఫ్రైయర్స్ ను ఓడించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు.

**REV NEW LS - EXAM BILL PASSED**

లోక్‌సభ ఈరోజు 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు, 2026'ను ఆమోదించింది. ఈ బిల్లు 2024 నాటి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించబడింది. ఈ చట్టంలో నేరస్థులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, పది కోట్ల రూపాయల వరకు జరిమానా, దోషుల ఆస్తుల జప్తు వంటి కఠినమైన శిక్షలతో కూడిన పలు కీలక నిబంధనలను చేర్చారు. కేసులను వేగంగా పరిష్కరించడానికి వీలుగా, రోజువారీ విచారణ కోసం రాష్ట్రా లు, కేంద్రపాలిత ప్రాంతా లు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ చట్టం సూచిస్తోంది. అంతేకాకుండా, పోలీస్ స్టేషన్‌లో సమాచారం నమోదైన తేదీ నుండి రెండు నెలల లోపు నేరాలపై దర్యాప్తు పూర్తి చేయాలి. చార్జ్‌షీట్ దాఖలు చేసిన మూడు నెలల లోపు విచారణలను ముగించాల్సి

ఉంటుంది. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సిబ్బంది , ప్రజా ఫిర్యాదులు , పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానమిస్తూ , చట్టాన్ని మరింత కఠినతరం చేయడానికి , వేగవంతమైన న్యాయాన్ని అందించడానికి ఈ సవరణను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కొత్త బిల్లు విద్యార్థులు , యువత సంక్షేమాన్ని కాపాడటంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని ఆయన అన్నారు. వివిధ పార్టీల పాలనలో ఉన్న పలు రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ సంఘటనలు జరిగాయని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు.

బైట్ ... జితేంద్ర సింగ్, కేంద్ర మంత్రి

చర్చలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలో విద్యావ్యవస్థ ఇప్పుడు చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. నీట్-యూజీ పరీక్ష నిర్వహణకు చేసిన ఖర్చు దేశ విద్యా బడ్జెట్ కంటే ఎక్కువని ఆరోపించారు.

బైట్ ... రాహుల్ గాంధి

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా ఖండించారు. గాంధీ తన వ్యాఖ్యలకు సభలో క్షమాపణ చెప్పాలని రిజిజు డిమాండ్ చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా రాహుల్ గాంధీని కేవలం బిల్లుపైనే మాట్లాడాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయవద్దని కోరారు. ఈ చర్చ జరుగుతున్న సమయంలో సభ రెండుసార్లు స్వల్పంగా వాయిదా పడింది. బిల్లు ఆమోదం పొందిన తర్వాత, స్పీకర్ ఓం బిర్లా సభను రేపు ఉదయం 11 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

**FUR. REV RS - NATIONAL HONOUR**

జాతీయ గీతంపై అవమానాల నిరోధక సవరణ బిల్లు - 2026'ను రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లు 'జాతీయగీతం అవమానాల నిరోధక చట్టం, 1971'ని మరింత సవరించనుంది. ప్రతిపాదిత చట్టం - జాతీయ గీతం 'జనగణమన'తో సమానంగా వందేమాతరం 'కు కూడా చట్టబద్ధమైన

రక్షణను కల్పించాలని కోరుతోంది. వీటిపై నేరాలకు పాల్పడితే మూడేళ్ల వరకు జైలు శిక్ష , జరిమానా లేదా ఈ రెండూ విధించబడతాయి. ఈ బిల్లుపై జరిగిన చర్చకు హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానమిస్తూ ... ఈ బిల్లులోని సవరణ కేవలం ఒక శాసనపరమైన మార్పు మాత్రమే కాదని, ఇది దేశ ఆత్మ, సాంస్కృతిక వారసత్వం, స్వాతంత్ర్య పోరాట ఆదర్శాల పట్ల సామూహిక నిబద్ధతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం ఎలాంటి శిక్షలు ఉన్నాయో, వందేమాతరంను ఉద్దేశపూర్వకంగా అవమానించిన వారికి కూడా అదే విధంగా శిక్ష విధించబడుతుందని రాయ్ స్పష్టం చేశారు. బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాజ్యసభ ప్రత్యేక ప్రస్తావనలను చేపట్టింది . ఇందులో సభ్యులు అత్యంత ప్రాధాన్యత కలిగిన సమస్యలను ప్రస్తావించారు . ఆ తర్వాత , రాజ్యసభ రేపు ఉదయం 11 గంటల వరకు వాయిదా పడింది.

NSD

**PM- NASHA MUKT CAMPAIGN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే ఆదివారం వి కసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువ ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభి స్తారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు కోటి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాల్గొనేవారంతా మత్తుపదార్థాల విముక్తి ప్రతిజ్ఞ చేస్తారని కేంద్ర మంత్రి తెలిపారు. 'నషా ముక్త్ యువ ఫర్ విక్షిత్ భారత్ ' ప్రచారం అనేది దేశవ్యాప్తంగా 100 వారాల పాటు సాగే ఒక 'జన భాగస్వామ్య ' ఉద్యమం. యువత మత్తుపదార్థాల వ్యసనానికి దూరంగా ఉండేలా ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం యువత నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలు, కమ్యూనిటీ ర్యాలీలు, నషా ముక్త్ ప్రతిజ్ఞలు వంటివి నిర్వహించబడతాయి. ఈ ప్రచారం లో యువతను భాగస్వాములను చేసేందుకు మై భారత్ వాలంటీర్లు , NSS, యువజన క్లబ్‌లు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు , పారిశ్రామిక సంఘాలు , ఆధ్యాత్మిక

సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి. దీనిలో భాగస్వాములు కావాలనుకునే వారు 'మై భారత్' ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

NSD

**PREZ-ARTISTS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో భారతీయ సాంప్రదాయ కళారూపాలకు చెందిన ఒక కళాకారుల బృందాన్ని కలుసుకు ని, వారి కళాఖండాలను వీక్షించారు. 'ఆర్టిస్ట్స్-ఇన్-రెసిడెన్స్ ప్రోగ్రామ్' కింద బనారస్ మురళీ , థాంగ్ కా , నాయక, కేరళ మురళీ, బసోహ్లి, సుర్పూర్, మైసూర్ వంటి సాంప్రదాయ కళారూపాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 12 మంది కళాకారులు ప్రస్తుతం రాష్ట్రపతి భవన్‌లో బస చేస్తున్నారు. ఈ కార్యక్రమం భారతదేశ కళా సంప్రదాయాల స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుంది , అలాగే సాంస్కృతిక గుర్తింపును కాపాడటంలో , భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిని అందిస్తుంది.

NSD

**DAY-IMD**

ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఈరోజు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, ఢిల్లీ, కొంకణ్, గోవా, కేరళ, మాహే ప్రాంతాలలో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అలాగే రాబోయే రెండు రోజుల పాటు నాగాలాండ్ , మణిపూర్, మిజోరాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ , సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**EVE CWG - MEDALS**

గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ లో భారత బాక్సర్ సాక్షి చౌదరి 51 కేజీల విభాగంలో సెమీఫైనల్‌కు దూసుకెళ్లి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నారు. నేటి మ్యాచ్‌లో సాక్షి 5-0 తేడాతో ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన కైట్లిన్ ఫ్రైయర్‌సను ఓడించి చివరి దశకు చేరుకున్నారు.

అంతకుముందు, పురుషుల 10 వేల మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించడం ద్వారా భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ చరిత్ర సృష్టించారు. కామన్వెల్త్ గేమ్స్ లో ఈ విభాగంలో పతకం సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా నిలిచారు.

మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ ఈవెంట్‌లో హర్జీందర్ కౌర్ రజత పతకాన్ని సాధించారు. హర్జీందర్‌కు కామన్వెల్త్ గేమ్స్ లో ఇది వరుసగా రెండో పతకం. గతంలో 2022 బర్మింగ్‌హామ్ గేమ్స్‌లో ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.

దీంతో గ్లాస్గో గేమ్స్ లో భారతదేశం మొత్తం పతకాల సంఖ్య 12కి చేరింది. ఇందులో 2 స్వర్ణాలు, 7 రజతాలు, 3 కాంస్య పతకాలు ఉన్నాయి.

NSD

**SANJIO::MEENU EPP 29.07.2026**

**REV NEW LS - EXAM BILL PASSED**

The Lok Sabha today passed the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026. The Bill seeks to amend the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024. The legislation incorporates several significant provisions, including stringent penalties such as imprisonment for up to ten years, fines of up to ten crore rupees, and the seizure of the properties of convicted offenders. To ensure the expeditious disposal of cases, the legislation mandates that every State Government and Union Territory Administration establish Special Fast Track Courts for the day-to-day trial. It further provides that investigations into offences must be completed within two months from the date the information is recorded at the police station. The trials must be concluded within three months from the filing of the chargesheet.

Replying to the discussion on the bill, Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh said, the amendment in the bill has been brought to make the law more stringent and ensure speedy justice. He said, the new Bill is a reaffirmation of the government's commitment to safeguard the welfare of students and youth. Dr Singh said, the incidents of paper leaks have taken place in various states ruled by different parties.

**(Byte - Dr Jitendra Singh)**

Hitting out at the Opposition for their conduct, Dr Singh said that

when an important bill is being discussed, the Opposition is playing politics, instead of offering suggestions. He also criticised Leader of the Opposition Rahul Gandhi for using unparliamentary language, saying it is inappropriate and unfortunate. Replying to Mr Gandhi's accusation against Union Home Minister Amit Shah, Dr Singh said that the government repeatedly clarified that no shots were fired and only tear gas was used. He said, since no shots were fired, the question of issuing an order does not arise as the authority to issue such an order rests with the magistrate, not the Minister.

**(Byte - Jitendra Singh)**

Earlier, participating in the discussion, JDU MP Dileshwar Kamait expressed gratitude to Prime Minister Narendra Modi for bringing the Bill in Parliament, stating that it will ensure a brighter future for students while enhancing transparency in the education system. He said that the bill has been brought in the interest of students. Mr Kamait added that the new legislation provides for time-bound investigations and stringent punishment to ensure accountability and curb malpractices.

Opposing the bill, N K Premachandran of RSP said that the bill is inadequate to achieve the purpose stated in the bill. He alleged that the changes brought in the proposed bill are merely cosmetic.

Participating in the discussion, Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi said that the education system in the country has now become very expensive. He alleged that the money spent on conducting NEET-UG examination is more than the education budget of the country. Mr Gandhi said that the Students' protest on the NEET issue was not violence or hatred but a deep expression of the youth, and all political parties must respect this expression.

**(Byte - Rahul Gandhi)**

Parliamentary Affairs Minister Kiren Rijiju strongly objected to the remarks of Rahul Gandhi against Union Home Minister Amit Shah. Mr Rijiju demanded that Mr Gandhi should apologise in the House for his remarks. Lok Sabha Speaker Om Birla also requested Mr Gandhi to speak only on the bill and do not level allegations without any facts. The House also witnessed two brief adjournments during the discussion. After passing the bill, Mr Birla adjourned the House till 11:00 AM tomorrow.

**<><>ANAND/DIPENDRA/ANUPAM/1551**